రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతి ప్రతం అందజేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో నిలిచిపోయిన రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి, సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు మేడ్చల్ బిజెపి నేతలు వినతి పత్రం అందజేశారు. నాలుగేళ్ల క్రితం మేడ్చల్‌లోని రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపిపేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి బ్రిడ్జిని పూర్తి చేసే విధంగా సహకారం అందించాలని కోరారు. బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అంజేయులు, నాయకులు రాఘవరెడ్డి, రాగం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలి : జిల్లా కార్యదర్శి

**దోమ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ఈ నెల 16 న జరిగే ఆశవర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.రామక్రిష్ణ అన్నారు. బుధవారం నాడు దోమ మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ఆశవర్కర్లతో సమ్మెపై వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ ఆశవర్కర్లకు ఇవ్వవలసిన రెండు నెలల వేతనం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో ఈ నెల 9న జిల్లా కలెక్టర్‌రేట్ ముట్టడి కార్యక్రమము చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆశవర్కర్ల కుటుంబాలు దయనీయస్థితిలో ఉన్నాయని వారందరికి కనీస వేతనం 26 వేల రూపాయలుఇవ్వాలని అన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశంలో ఆశవర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతకల్పించాలని నిర్ణయించిందని తెలిపారు. పదిసంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదనిఅన్నారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అందరు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మాదవి, రమాదేవి, బుడ్డమ్మ, సత్యమ్మ, యశోద, లక్ష్మి, మహేశ్వరి, తదితరులు పాల్గోన్నారు.

# గృహజ్యోతికి సన్నద్ధం

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డేటా సేకరణ షురూ
### ప్రభుత్వం విధి విధానాలు ప్రకటించడమే తరువాయి
### ఆధార్, సర్వీస్ నెంబర్ అనుసంధానం చేసే పనిలో అధికారులు






మాడ్గుల మండలంలో వివరాలు సేకరిస్తున్న విద్యుత్ సిబ్బంది

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పడంతో అందులో భాగంగా గృహ జ్యోతి ఒక్కటి. అందుకు అనుకులంగా గృహజ్యోతి పథకం అమలుకు ప్రభుత్వం సన్నాహాకాలు చేస్తుంది. ఈ పథకం ద్వారా గృహాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల అమలులో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచి అందుబాటులోకివచ్చాయి. ఇటీవల మరోరెండు పథకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గృహజ్యోతి పథకం కోసం వినియోగదారుల రేషన్‌కార్డు, ఆధార్ కార్డు నెంబర్‌ను వినియోదారుల సర్వీస్ నెంబర్‌తో అనుసంధానం చేయాలని నిర్ణయించారు.

**హామీ కార్యరూపం**

తాము అధికరంలోకొస్తే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ ప్రస్తుతం కార్యరూపం దాలుస్తుంది. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటిని అమలు చేసిన ప్రభుత్వం మరో రెండు పథకాలను అమలుకు సిద్ధమవుతుంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందే సీఎం రేవంత్‌రెడ్డి సర్కర్ తాము ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల జరిగిన క్యాబినెట్‌లో గృహజ్యోతి పథకం అమలుకు నిర్ణయించింది. దీంతో విద్యుత్ అధికారుల అదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో డేటా స్వీకరణ ప్రారంభించారు. ప్రజాపాలనలో ఉచిత కరెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెందిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కరెంట్‌బిల్లు మొబైల్ నెంబర్ మొదలగు వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద విద్యుత్ వినియోగం బిల్లింగ్ జరుగుతున్న నేపథ్యంలో అధికారులు అక్కడ వినియోదారుల నుండి వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

**శరవేగంగా అర్హుల గుర్తింపు**

గృహ అవసరాలకు వినియోగించే కరెంట్‌ను విద్యుత్ శాఖ కేటగిరి 1గా పరిగణిస్తుంది. కేటగిరి1 ప్రకామమే విద్యుత్ బిల్లులను వసూలు చేస్తుంది. జిల్లాలో ఉన్న కేటగిరి 1లో విద్యుత్ కనెక్షన్‌లకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులను గురించే పనిలో పడ్డారు. జిల్లాలోని అన్ని డివిజన్, సబ్ డివిజన్ సెక్షన్ల వారిగా ప్రతి బిల్లింగ్ స్టాఫ్‌తో పాటు లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, ఎఈలు, ఏడీఈలు, డీఈలను భాగ్యస్వాములను చేశారు. రంగారెడ్డి జిల్లాలోని ప లు డివిజన్లలో ఈ కార్యక్రమంలో అధికారులు ఇంటింటికి తిరి గి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ప్రభుత్వం నుండి ఈ నెల15 వరకు డేటా సేకరణ పూర్తి చేయాలని చెప్పినప్పటికి పూర్తి కాకుంటే తొందరలోనే పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వం విధి విధానాలు ప్రకటించాక వారు ప్రకటించే వరకు వీలైతే కొత్తగా సైతం దరఖాస్తులను స్వీకరిస్తామని అధికారులు అంటున్నారు.

**కేటగిరి 1 వారికే గృహజ్యోతి వర్తింపు**

**గోపయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ**

జిల్లాలో గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు డేటా సేకరణ జరుగుతుంది. ఇప్పటికే ప్రజాపాలనలో ఉచిత విద్యుత్ కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలు జిల్లా యాంత్రాంగంకి అందింది. క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వివరాలను సేకరించి ఉంచుతున్నాం. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి అద్దె ఇంటీలో ఉన్నవారికి కూడ ఈ పథకం వర్తిస్తుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత కరెంట్ పథకం ప్రారంభం మవుతుంది. జిల్లాలో 200 లోపు విద్యుత్ వాడకం వినియోగదారులు ఎక్కువ మంది ఉంటారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా
# ఉపాధ్యాయులు కృషి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాత వార్త :** జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాదించేలా ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధ్యక్షతన 10వ తరగతి పరీక్షలపై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు పని చేయాలన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో పాస్ అయితేనే జీవితంఒ మెరుగైన స్థితిలో ముందుకు సాగుతారని తెలిపారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో వనరులు మెరుగు పడ్డాయని, విద్యార్థులు ఎంత వెనకబడి ఉన్నా మెరుగైన శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారన్నారు. వందకు వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించినా విద్యార్థులు ఫెయిలైతే అది మన బోధన లోపమేనని అన్నారు. గత ఫలితాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రయత్నించాలని అన్నారు. గురువులకు తన శిష్యుడు ఉన్నతస్థానానికి వెళితే ఎంత గౌరవంగా భావిస్తారో, అదే ఫెయిలైతే అంతే అవమానంగా భావించాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు అత్యధికశాతం మ్యాథ్స్, సైన్స్ సబెక్టుల్లోనే వెనుకబడి ఉన్నారని, అలాంటి వారిపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఫలితం ఉంటుందని సూచించారు. ఉత్తమ ఫలితాలు కోసం ఎక్కువగా స్లిఫ్ టెస్టులు, మాక్ టెస్టులు నిర్వహించి వాటిపై రివిజన్ చేస్తే విద్యార్థులకు ఫైనల్ పరీక్షల భయం పోతుందన్నారు. రివిజన్ చేస్తే విద్యార్థులు మరిచిపోరని తెలిపారు. ప్రాక్టీస్ ఎక్కువగా చేయించేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల వెనుకాలబాట్లపై చర్చించి వారికి సూచనలు చేయాలన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి సుషిందర్ రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి 5 గురి చొప్పున బృందాలు చేసి మెరుగైన సూచనలు చేసి, పరీక్షలకు ప్రిపేర్ చేయాలన్నారు. పరీక్షలు జరిగే వరకు పాఠశాలలో ఎలాంటి కల్చరల్ యాక్టివిటిస్ లాంటివి నిర్వహించకుండ, విద్యార్థులచే ప్రతి సబ్జెక్టును ప్రాక్టీస్ చేయించి సబ్జెక్టుపై పట్టు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు సమిష్టిగా పని చేస్తే పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు పలు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

## నులి పురుగుల నివారణకు అధికారులు కృషి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** నులి పురుగుల నివారణకు విద్యార్థులందరికీ మాత్రలు అందించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 12వ తేదిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 19న జిల్లాలోని విద్యార్థులందరికీ 100శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం 1 నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు వరకు రెండు సార్లు మాత్రలు అందించడం జరుగుతుందని 2 సంవత్సరాల వయస్సు లోపు వారికి అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వారికి 1 మాత్ర అందించడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకునే ముందు విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, మెప్మా పిడి రవి కుమార్, డిఐఓ డాక్టర్ బుచ్చిబాబు, సాటిసికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వివి ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డివో విజయ్ కుమారిలతో కలిసి వికారాబాద్ పట్టణంలోని ఈవీఎం గిడ్డంగి, మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ఈవీఎంల మొదటి విడత పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం 5వ తేది నుండి మొదలై ఈనెల 14 వరకు ఫస్ట్ లేవల్ చెకప్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన జరిపేందుకు ఈసిఐఎల్‌కు చెందిన 12మంది సాంకేతిక నిపుణుల బృందం ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు.



ఈవీఎం రూమ్‌లను సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
### పారిశుద్ధ్య వారోత్సవాల్లో గ్రామలను క్లీన్‌గా మార్చాలి
### పాఠశాలలకు రంగులు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
### మత్తు పదార్థాల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి




గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారుల రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రజలకు అధికారులు జవాబుదారిగా పనిచేయాలని, సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను అదేశించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులతో బుదవారం రివ్యూ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని గ్రామాలన్ని క్లీన్‌గా తీర్చిదిద్దాలని ఈ కార్యక్రమం ప్రత్యేక పాలన అధికారులకు ప్రజల మన్ననలు పోందడానికి మంచి అవకాశమన్నారు. వచ్చే ఎండాకాలంలో గ్రామాల్లో మంచి నీటి సమస్య రాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అదేవిదంగా అధికారులు గ్రామాల్లో ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, పాఠశాలలకు రంగులు వేయించడానికి, మర్మతులు చేయించడానికి ప్రతిపాధనలు సిద్దంచేసి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి తనకు వచ్చిన నిధుల్లో నుంచి 30శాతం నిధులు ఖర్చు చేయడానికి సిద్దంగా ఉన్నానని అన్నారు. గ్రామాల్లో లోవోల్టేజి సమస్య ఉండకుండా చూడాలని విధ్యుత్ శాఖ అధికారులను అదేశించారు. గ్రామ పంచాయితీల్లో ఎమర్జెన్సి పనులు ఏమైన ఉంటే ప్రతిపాదనలు సిద్దంచేసి తనకు తెలియజేయాలని దీంతో ప్రియారిటీలో సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. మత్తు పదార్థాల వినియోగంపై ఎక్కడ చిన్న సమాచారం ఉన్నా ప్రత్యేక నిఘా పెట్టాలని ఎక్స్‌సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులకు సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలు ఆగం చేసుకుంటున్నారని... గ్రామాల్లో ఎవరైన మత్తు పధార్థాలు వాడుతున్నా, విక్రయిస్తున్న ప్రజలు గ్రామల్లోని ప్రత్యేక అధికారులకు సమాచారం ఇవ్వాలని దీంతో అరికట్టడానికి వీలుగా ఉంటుందన్నారు. మత్తు పదార్థాల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని, అందుకోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఎక్స్‌సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, సుకన్య, జిల్లా ఉపాధిహామి అధికారి నీరజ, నాలుగు మండలాల గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, తదితరులు న్నారు.




విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న మోటివేషన్ నిపుణులు

# ప్రణాళికతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలి

### పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికావద్దు : మోటివేషన్ నిపుణులు సుధాకర్, కాసీంలు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) :** పరీక్షల సమయం ఆసన్నమైందనని విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఒక ప్రణాళిక ప్రకారం చదవాలనని అధ్యాపక బృందం విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం 10, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎలా సన్నద్ధం కావాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి మోటివేషన్ స్పీకర్లు సుధాకర్, కాసీం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ... పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది విద్యార్థులు ఒత్తిడికి గురవుతారని, అలా కాకుండా జాగ్రత్తగా ఒక ప్రణాళిక ప్రకారంగా చదువుకుంటే ఎలాంటి ఒత్తిడిలు ఉండవని వారు సూచించారు. విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ వహిస్తే మంచి మార్కులు సాధిస్తారని వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదివిన అంశాలను ఏ విధంగా గుర్తు పెట్టుకోవాలి. తల్లిదండ్రులను ఏవిధంగా గౌరవించాలి అనే అంశాలపై విద్యార్థులకు ఉదాహరణల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కేఎల్ఎం పౌండేషన్ తమ సహకారాన్ని అందజేశారు. అనంతరం ఇంటర్ ద్వితీయ, ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు, పదవ తరగతి విద్యార్థులు వారి యొక్క అభిప్రాయయాలను పంచుకునానరు. ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ హేమలత, అధ్యాపకుల బృందం అతిథులైన కాసీం, సుధాకర్‌లను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా కమ్మదనం ఉపాధ్యాయ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రేణుక

**నవాబుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కొనసాగుతున్న ఆదర్శపాఠశాలలో విద్యార్థినీలకు వసతి గృహం ఉంది. ఈ గృహంలో 86 మంది విద్యార్థినులు ఉంటున్నారు. అయితే గత కొన్ని రోజులుగా రాత్రిపూట వసతిగృహంలో వింత శబ్దాలు వస్తున్నట్లు విద్యార్థినులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని సంబంధింత అధికారులు బయటకు రాకుండా జాగ్రత్త వహించారు. అయితే వింత శబ్ధాలు యథా విధిగా కొనసాగడంతో విద్యార్థినులు ఇంటి బాటపట్టారు. దీంతో మిగతా విద్యార్థులు అక్కడే ఉంటూ బిక్కుబిక్కుమంటూ రోజుల వెళ్లదీస్తున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా విద్యాధికారి రేణుక బుధవారం ఆదర్శపాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. వసంతి గృహంలో చోటు చేసుకున్న విషయంపై ఆరాతీశారు. వసతి గృహం కాపలాగా పనిచేస్తున్న చంద్రమ్మ, వార్డెన్ నాగమినిలపై అనుమానం ఉందని విద్యార్థినుల ప్రాథమిక విచారణంలో తెలిసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా రాత్రి అధికారులు వసతి గృహంలో బసచేయనున్నట్లు విద్యాధికారి తెలిపారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాన్ని కనిపెట్టనున్నట్లు వారు తెలిపారు. ఎంపిడివో సుమితమ్మ ఎస్‌వో ఆశలత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న డిఈవో రేణుక



## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి : ఎమ్మెల్యే వివేకానంద


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

కొంపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో 6వ వార్డు ఎకోల స్కూల్ రోడ్డు నుండి గజానన హోమ్స్ వరకు, శాంతినికేతన్ (ఆకృతి డెవలపర్స్) నుండి మైరా సుపీరియల్ లివింగ్ హోమ్స్ వరకు రూ.76లక్షల వ్యయంతో చేపడుతున్న బిటి రోడ్డు, రూ.5లక్షల వ్యయంతో వార్డు నెంబర్ 2లో కచేరి బస్తీయందు అంగన్వాడీ స్కూల్ యొక్క కిచెన్ రూమ్, 3వ వార్డు కొంపల్లి కమాన్ నుండి శివాలయం గుడి వరకు రూ.17లక్షల వ్యయంతో చేపడుతున్న విద్యుత్ పనులను శాసనసభ్యులు కెపి వివేకానందగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్, కమీషనర్ కె.శ్రీహరి, వైస్‌చైర్‌పర్సన్ రత్లావత్ గంగయ్య నాయక్, ఏఈ ప్రవీణ్ కుమార్, పలువురు వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలపై తక్షణం స్పందించాలి: అధ్యక్షులు సుధాకర్


విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్న మీటర్ రీడింగ్ కార్మికులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విద్యుత్ విభాగంలో పనిచేసేకార్మికుల వేతనాలను పెంచేందుకు తక్షణం చర్యలు చేపట్టి శారీరక, మానసిక వత్తిళ్లనుండి తమను కాపాడాలని మీటర్‌రీడింగ్ కార్మికుల సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు గత రెండు రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల ఆధ్వర్యంలో ఉన్నతాదికారులకు వినతిపత్రం సమర్పించి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా కార్మిక సంఘ అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మీటర్‌రీడింగ్ కార్మికులుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను వెల్లదీస్తున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. సంఘం పాధ్యక్షులు సంతోశ్, సలీమ్, శివలు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న రూపాయి బిల్లు సరిపోవడంలేదని దీనిని తక్షణం పెంచితమ కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేప ట్టాలన్నారు. సంస్థకు వెన్నెముకగా ఉన్నతమకు కనీసవేతనం లేకపోవడంతో గత 20సంత్సరాలుగా దీనిని నమ్ముకుని పనిచేస్తున్న తమకు తీవ్ర మానసిక, శారీరక వత్తిళ్లకు గురవుతున్నాన్నారు.

## బేగంపేట్‌లో అభివృద్ధి పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే


బేగంపేట్ బ్రాహ్మణ వాడి,వడ్డెర బస్తీలలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాల నుంచి వరద ముంపు సమస్యలతో బాధపడుతున్న నాలా పరివాహక ప్రాంతాన్నీ శాశ్వత మరమ్మత్తు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం బేగంపేట్ డివిజన్‌లోని బ్రాహ్మణ వాడి, వడ్డెర బస్తీలలో నాలా అభివృద్ధి పనులు, నూతనంగా చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులను గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ బస్తీలలో చేపట్టిన అభివృద్ధి పనులు కనీ, వినీ ఎరుగని రీతిలో జరిగాయని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తలససానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పోరేటర్ మహేశ్వరీ, బేగంపేట్ సర్కిల్ డిసి శంకరయ్య, ఇంజనీర్లు సుదర్శన్,శ్రీధర్, వినోద్, శషాంక్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆరీఫ్, శ్రీహరి, ఆకుల హరిక్రిష్ణ పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇండియాకు ఐటీహాబ్‌గా మారింది

### నెదర్లాండ్స్ ఇండియా, భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్


నాలెడ్జ్‌సిటీని సందర్శించిన మారిసా గెరాడ్స్, కిరణ్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: ఐటీరంగంలో హైదరాబాద్ ఇండియాలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందని పెట్టుబడులకు ,ఉపాధి అవకాశాలున్నాయని నెదర్లాండ్స్ ఇండియా, భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్ అన్నారు. ఈమేరకు బుధవారం నాలెడ్జ్ సిటీలోని డచ్‌కు చెందిన జిబియా సిఎంఐటి, ప్లానెట్ సాఫ్ట్‌వేర్ సంస్థలను సందర్శించారు. జిబియా సివోవో కిరణ్‌మధునాపంతులతో కలిసి డచ్‌కంపెనీలో పనిచేసునతన్న ఉద్యోగులతో మాట్లాడారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాను తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చానని ఇక్కడ వ్యాపార పెట్టుబడులు విస్తరించేందుకు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడంతోపాటు సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడబోతున్నట్లు తెలిఎపారు. తమ దేశంలోని పలువ్యాధులకు చెందిన 80శాతం మందులు ఇండియానుంచే ఎగుమతి అవుతున్నాయని ఇది ఎంతో గొప్పవిషయమన్నారు. అదేవిధంగా ఐటీరంగంలో సైతం హైదరాబాద్‌లో ఎంతో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. డచ్‌కు చెందిన దాదాపు 20కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

## బియ్యపు గింజలపై రామమందిరం నమూనా

### మినియేచర్ ఆర్టిస్ట్ డాక్టర్ గుర్రం దయాకర్ కొత్త రికార్డు


దయాకర్‌ను సన్మానిస్తున్న బాబుమోహన్ ,కెవిరమణారావు, బియ్యంపు గింజలతో రామమందిరం నమూన

హైదరాబాద్, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: బియ్యపు గింజపై ఆయోధ్య రామమందిర నమూనా తయారు చేసిన మినియేచర్ ఆర్టిస్ట్ డాక్టర్ గుర్రం దయాకర్ కొత్తరికార్డును నెలకొల్పారు. 16,200 బియ్యం, చిరుధాన్యలతో రామమందిర నమూనాను తయారు చేశారు. ఆయన ప్రతిభను గుర్తిస్తూ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్సు, భారత్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు కల్పించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జైజవాన్ జైకిసాన్, జైకళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీనటుడు బాబుమోహన్ ,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, జాతీయ అంతర్జాతీయ వరల్డ్‌రికార్డ్సు ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ కేవీ రమణారావు, వరల్డ్ రికార్డ్సు అడ్వయిజరీ కమిటీ ఉపాధ్యక్షులు, మేమసైతం యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చకిలం స్వప్న శ్రీనివాస్‌లతో కలిసి శాలువా, పూలబొకేతో సత్కరించారు.

## ప్రజా సమస్యలపై చర్చించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: గురువారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రజా ప్రతినిదులు ప్రజా సమస్యలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటిలపై ఏలాంటి నియమనిబంధనలు ప్రకటించలేదని అందరికి అన్ని గ్యారంటిలు అందేలా చూడాలన్నారు.

## పాన్‌షాప్‌లో చోరీ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్‌కాలనీలోని ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న ఓ పాన్‌షాప్‌లో తాళాలు పగులగొట్టీ విలువైన సిగరెట్లను, నగదును ఎత్తికెళ్లిన సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్డగుట్టలో నివాసం ఉంటున్న ఊర్మిళ గత కొన్ని సంవత్సరాల నుంచి టీచర్స్‌కాలనీ ప్లే గ్రౌండ్ వద్ద పాన్‌షాప్‌ను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుంది. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టీ 8 వేల రూపాయల విలువ చేసే సిగరెట్లు, రూ.2 వేల నగదును దోచుకెళ్ళారు. బుధవారం పాన్‌డబ్బాను పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గమనించి తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించిన కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభాకర్‌రెడ్డి నగర్, రామ్‌రెడ్డి నగర్, మసీద్‌గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా విజయం సాధించిన అబ్దుల్ భాఖి, సెక్రటరీ దత్తు ముదిరాజ్, సీనియర్ సభ్యులు రామ్‌రెడ్డిలను కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాల ప్రతినిధులు బస్తీ సమస్యల విషయంలో చొరవ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. అబ్దుల్ భాఖీ గెలుపుకోసం సహకరించిన రామ్‌రెడ్డి, విష్ణు, రమేష్ విహారి తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, దేంది అరవింద్‌రెడ్డి, కొమ్ము బాబు, అల్లాపూర్ మెయిజ్, నాగమల్లీ పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీల్లో రికార్డు సృష్టించిన ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్


ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లైఫ్ చైర్మన్, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు విజేత శ్రీనివాస్‌కు మెమోంటోను ప్రదానం చేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఎపి విజయవాడ కృష్ణానదిలో జరిగిన 24వ కృష్ణా రివర్ స్విమ్మింగ్ పోటీలలో రాజేంద్రనగర్‌లోని హైదర్‌గూడకు చెందిన ఆర్టీసీ ఉద్యోగి కొంగళ్ళ శ్రీనివాస్ దుర్గా ఘాట్ 1.50 కిలో మీటర్ల దూరాన్ని కృష్ణానదిపై 38 నిమిషాలలో స్విమ్మింగ్ చేసి రికార్డు సృష్టించారు.స్విమ్మింగ్ పోటీలలో విజయం సాధించిన ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్‌ను ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. స్విమ్మింగ్ పోటీలు నిర్వహించిన ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లైఫ్ చైర్మన్ చైర్మన్,మాజీ ఎంపి గోకరాజు గంగరాజు ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్‌ను అభినందించి మెమోంటోను అందజేశారు.కాగా ఫిబ్రవరి నెల 13వ తేదీన గోవాలో జరగనున్న నేషనల్ స్విమ్మింగ్ పోటీలలో శ్రీనివాస్‌పాల్గొననున్నారు.కాగా ఈ స్విమ్మింగ్ పోటీలలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన 450 మంది స్విమ్మింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుట్టి యాదగిరిముదిరాజ్‌కు 'సేవారత్న' అవార్డు



యాదగిరికి రవీంద్రభారతిలో సేవా రత్న అవార్డును ప్రదానం చేస్తున్న వంశీశాస్త్రీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్, ఆలే నరేంద్రతో కలిసి పనిచేసి పలు కార్మిక సంస్థలకు అధ్యక్షుడిగా, నాటి ఉమ్మడి ఎపిలో ఎన్‌టిఆర్‌తో కలిసి పలు ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పుట్టి యాదగిరి ముదిరాజ్‌కు పినాకిని మీడియా సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనకు రవీంద్రభారతిలో 'సేవారత్నా' అవార్డును ప్రదానం చేసింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితోపాటు ఎన్నో సేవా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పుట్టి యాదగిరిముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి తమ సంస్థ సేవారత్న అవార్డును ప్రదానం చేయడం జరిగిందని ఆ సంస్థ సిఇవో వంశీశాస్త్రీ ఈ సందర్భంగా చెప్పారు.

## పాఠశాల అదనపు తరగతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పద్మశాలిపురం జిల్లా పరిషత్ స్కూల్‌లో వి డ్రీమ్,నిర్మాణ సంస్థల సౌజన్యంతో 36 లక్షల రూపాయలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులు,మరియు ప్రహారీ గోడను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువు కుంటున్న పాఠశాలలో మౌళిక వసతులు కల్పన చేయటం అభినందనీయమని తెలిపారు.వి డ్రీమ్ నిర్మాణ సంస్థ ప్రతినిధి అనురాధను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ గౌడ్,పద్మశాలి పురం బిఆర్ఎస్ నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర సినిమా సెన్సార్ బోర్డు మెంబర్‌కు సన్మానం


పోతరాజు హారికిషోర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న బసవరాజు శ్రీనివాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కేంద్ర సనిమా సెన్సార్ సర్టిఫికెట్ బోర్డు అడ్వయిజరీ ప్యానెల్ మెంబర్ పోతరాజు హరి కిషోర్‌ను బిఎస్ఎస్ఎఫ్ సంస్థ ఘనంగా సన్మానించింది. ఈ మేరకు చిక్కడపల్లిలోని భారత్ సేవా సహకార ఫోరం( బిఎస్ఎస్ఎఫ్) కార్యాలయంలో పోతీరాజు హారికిషోర్‌ను బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజు హారికిషోర్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి డా. శివాజి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బిఎస్ఎస్ఎఫ్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు చెప్పారు. 30 సంవత్సరాలుగా హారికిషోర్ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన తమ సభ్యునిగా ఉన్నారని చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. కేశవ్‌నగర్‌లని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాల కమిటీ మెంబర్‌గా ఆయన సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ శర్మ, భట్టిప్రోలు షన్ముఖ రవి, తిమ్మరాజు, రాజ్‌కుమార్, ఇనార్ కుమార్, కోడూరి విజయ్ కుమార్, బల్‌రాం నాయుడు తధితరులు పాల్గొన్నారు.

## ఆచార్య మృణాళినికి సుబ్రహ్మణ్యశాస్త్రి సాహితీ పురస్కారం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి కళాపీఠం ఆధ్వర్యంలో ప్రఖ్యాత రంగస్థల ప్రయోక్త, నటుడు, రచయిత బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి 87వ జయంతి సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్, సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి, ప్రముఖ రచయిత్రి ఆచార్య సి.మృణాళినికి బుర్ర సుబ్రహ్మణ్యశాస్త్రి పేరిట సాహితీ పురస్కారం బహూకరిస్తున్నట్లు పీఠం అధ్యక్షుడు రేవతీ రామకృష్ణ, కార్యదర్శి భాగి శివశంకరశాస్త్రి మీడియాకు తెలిపారు. ఈ మేరకు 9 గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ అండ్ మానిటరింగ్ కమిషన్ ఛైర్మన్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, ఆచార్య బి.నాగిరెడ్డి తదితరులతో కలిసి ఆచార్య సి.మృణాళిని ఘనంగా సన్మానించి బుర్ర సుబ్రహ్మణ్యశాస్త్రి సాహితీ పురస్కారం బహూకరిస్తారని వివరించారు. అధికసంఖ్యలో సాహితీ, రంగస్థల ప్రియులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.


దూద్‌బౌలిలో చిన్ననాటి స్నేహితులతో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి

చార్మినార్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పాతబస్తీ దూద్‌బౌలిలోని తన చిన్ననాటి స్నేహితులను కలిశారు. సీనియర్ బిజెపి నాయకులు సి.అశోక్ కుమార్ యాదవ్ ఆధ ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు. స్నేహితులతో కలిసి చిన్నప్పటి ఘటనలను త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1968 నుంచి అశోక్ కుమార్ యాదవ్‌తో తనకు పరిచయం ఉందని తెలిపారు.సీనియర్ బిజెపి నాయకులు అశోక్ కుమార్ యాదవ్, పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సన్నం రాజ్ మోహన్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్, రాజేశ్వరరావు వర్మ,బిజెపి నాయకులు నరేష్,పశాంత్, నిరంజన్‌తో పాటు పలువురు నాయకులు తిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని సన్మానించారు.

## ఎబివిపి మానవహారం

చార్మినార్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏబివిపి కోఠీ జిల్లా, చార్మినార్ శాఖ ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించారు.ఈ సందర్భంగా కోఠీ జిల్లా ఏబివిపి కన్వీనర్ సభావట్ కళ్యాణ్ మాట్లాడుతూ 5312 కోట్ల ఫీజు రియింబర్‌రెంట్‌ను వెంటనే ప్రభుత్వం విడుదల చేసి,విద్యార్దులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## శతక పద్యాలపై పిల్లల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

### ప్రముఖ సాహితీవేత్తలు, కవులు



సహజకవి యాముజాల రామచంద్రన్ రచించిన గ్రంథాలను ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: శతక పద్యాలపై పిల్లల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కేంద్ర సాహిత్య అకాడమి బాలపురస్కారగ్రహీత, కవి,రచయిత డాక్టర్ దాసరి వెంకటరమణ అన్నారు. బుధవారం యాముజాల కళాసమితి, రాగసప్తస్వరమ్ సంయుక్త ఆధ్వర్యంలో సహజకవి యాముజాల రామచంద్రన్ రచించిన 'శ్రీ వేంకటేశ్వరునికి పంచసహస్ర రమణీయ కంద మందారమాల' గ్రంథావిష్కరణ సభ, గ్రంథరచయితకు రాగసప్తస్వరమ్ ఆత్మీయంగా సత్కరించే కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధినేత్రి వివిఎస్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు సొలిటిటర్ జనరల్ నరసింహశర్మ, ప్రముఖ కవి, దూరదర్శన్ విశ్రాంత అదనపు డీజీ, అవధాని, శతాధిక గ్రంథకర్త రేవూరి అనంతపద్మనాభరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేఫుల్‌టౌన్, ఓనర్స్ సిటీ అధ్యక్షుడు ఎస్.సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో విలక్షణ ఈలపాట గాయనీ ఎం.రోజా ఆధ్వర్యంలో అలనాటి మధుర గీతాలను ఈల ద్వారా ఆలపించారు. పద్మశ్రీ నిర్వహణలో శోభన్‌బాబు నటించిన చిత్రాల నుంచి గాయనీ గాయకులు ఎన్.మురళీధర్, సంపత్‌కుమార్, జగన్నాథరావు, ఐ.సంజయ్‌భరద్వాజ్, వరలక్ష్మి, లావణ్య తదితరులు అద్భుతంగా గానంచేశారు.

## సినీనటుడు సాయికుమార్‌కు "కళాతపస్వీ విశ్వనాథ్ జీవితసాఫల్య పురస్కారం' ప్రదానం



సినీనటుడు సాయికుమార్‌కు "కళాతపస్వీ విశ్వనాథ్ జీవితసాఫల్య పురస్కారం' ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఆనందభైరవి సాంస్కృతిక, సామాజిక సంస్థ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ గాయనీ, నేపథ్యగాయనీ శారదాసాయి ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ సినీనటుడు సాయికుమార్‌కు 'కళాతపస్వీ విశ్వనాథ్ జీవితసాఫల్య పురస్కారం' ప్రదానం చేసే కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో నేపధ్య గాయనీ గాయకులు, నంది అవార్డు గ్రహీతలు డి.సురేఖామూర్తికి ఎస్.జానకీ అవార్డు, వినోద్‌బాబుకు డాక్టర్ ఎస్పీబాలు అవార్డు, రాగా ఎస్టేట్స్ చైర్మన్ కె.రాగమయిలకు 'సేవారత్న' అవార్డులను బహుకరిం చారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ టీవీ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగబాల సురేశ్ హాజరవగా , వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది సోమంచి వెంకటేశ్వర్లు, గాయకుడు ఎల్.ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు. 'జీవితం సప్తసాగర గీతం' పేరుతో హిందీ, తెలుగు సినీ సంగీత కార్యక్రమంలో గాయనీ గాయకులు గాయనీ గాయకులు భానుప్రకాశ్ ఉమాపతి, గాయకుడు, సంగీత దర్శకుడు ఉదయ్‌కుమార్, ఉమాసింధు అద్భుతంగా గానం చేశారు.

## అయోధ్య దర్శనానికి బయలుదేరిన భక్తులు


అయోధ్యకు వెళ్తున్న భక్తులకు జెండా ఊపుతున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ

బేగంబజార్, ఫిబ్రవరి 7ప్రభాతవార్త: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సుమారు 1400 మంది రామ భక్తులు అయోధ్యలోని రాముని దర్శించుకునేందుకుగా వెళ్లారు. బుధవారం హైదరాబాద్ పార్లమెంట్ నియోకవర్గం బిజెపి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి 1400మంది రామభక్తులను తీసుకువెళ్లారు.అయోధ్యకు రైలులో వెళ్తున్న రైల్‌కు బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి,బిజెపి హెడ్ క్వార్టర్స్‌ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీలు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో ఉన్న బాల రాముని దర్శించుకునేందుకు బిజెపి ఆధ్వర్యంలో తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మరుసటి రోజు గురువారం రాత్రి7 గంటలకు అయోధ్యకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోయి చేరికలు



నిజాంపేట్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం రాజీవ్ గృహకల్పకు చెందిన సుధాకర్ వారి మిత్ర బృందం 10 కుటుంబాలకుపైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని బరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాజీవ్ గృహకల్పకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి


ఛీఫ్ రేషనింగ్ అధికారిని కలిసిన టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి,ఫిబ్రవరి 7ప్రభాతవార్త:తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఛీఫ్‌రేషనింగ్ అధికారి జి.ఫణంద్రరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని విన్నవించినట్లు చెప్పారు. అంతేకాకుండా ఛీఫ్‌రేషనింగ్ అధికారి జి.ఫణింద్రారెడ్డి ఆధ్వర్యంలో శాఖను మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో టిఎన్‌జిఓ కార్యదర్శి విక్రమ్‌కుమార్, కేంద్రసంఘం నాయకులు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: ఎబివిపి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న 5వేల300 కోట్ల ఫీజు రీయింబర్‌మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద బేగంపేట్, ప్యారడైజ్ టౌన్ విద్యార్థులు మహాధర్నా జరిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయినా విద్యా వ్యవస్థపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విద్యార్థి నాయకులు అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహానికి బలైపోయి కూలిపోయిన విషయం తెలిసికూడా అదే వైఖరిని కొనసాగించడాన్ని ప్రతీ విద్యార్థి గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటి కైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టి విద్యారంగ అభివృద్ధికి పూనుకోవాలని, లేకపోతే విద్యార్థుల నుండి మరో ఉద్యమ పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలు, మహేష్, సాకేత్, సికింద్రాబాద్ పీజీ కాలేజీ ప్రెసిడెంట్ చంద్రకాంత్, సెక్రటరీ చందు, ఎస్ఎఫ్ఎస్ కన్వినర్ గగన్, జ్యోష్నా, శివాణి, ఏబీవీపీ విద్యార్థి నాయకులు సందీప్, మహాలక్ష్మీ, ఉమా, మహేశ్వరీ, వర్ష, నాగరాజు, మహేష్, ముఖేష్, వంశీ, దినేష్, అక్షయ్, మనోజ్ పాల్గొన్నారు.



రోడ్డుపై మురుగు నీరును పరిశీలిస్తున్న నాయకులు

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**మర్పల్లి ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మండలంలోని దమస్తాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి పర్యటించారు. బిజెపి నాయకులు గ్రామ ప్రజలతో కలసి గ్రామంలో తిరగి గ్రామ సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సరైన మురుగు కార్వలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతుందని ప్రజలు అవేదన వ్యక్తంచేశారు. పాఠశాలకు కాంపౌండ్ వాలు లేకపోవడంతో మద్యం తాగి కాలిసీసాలు తరగతి గదుల్లో వేస్తున్నరని మగురు దోడ్లు లేకపోవడంతో పాత తరగతి గదులను టాలేట్లకు వాడుకుంటున్నారని ప్రజలు తెలిపారు. తరగతి గదులు లేక ఒకే తరగతి గదిలో మూడు తరగతుల విద్యార్తులకుతరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలో నెలకోన్న సమస్యలను పాఠశాల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కంఇంచాలని మాధవరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు మల్లేష్‌యాదవ్, రామేశ్వర్, రగుపతి, నరసిహారెడ్డి లక్కిరామ్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

**ధారూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** ధారూర్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బుధవారం వేగుగోపాల్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన బషీరాబాద్ మండలంలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు. జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసుల సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సంత్‌కుమార్ పరిగి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

## మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలి



వరినాట్లను పరిశీలిస్తున్న ఏఓ అరుణకుమారి

**ఆమనగల్లు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:** పంటసాగులో రైతన్నలు మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి అన్నారు. రసాయనాలపై పూర్తిగా ఆధారపడకుండా సేంద్రియ ఎరువులను వినియోగిస్తే అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆమె వివరించారు. బుధవారం ఆమనగల్లు మండలం విఠాయిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వరి, వేరుసెనగ పంటలను పరిశీలించారు. సమీపంలో వరినాట్లు వేస్తున్న వద్దకు వెళ్ళి పలు సలహాలు, సూచనలు అందజేశారు. వరిపంటలో కొసలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు గుడ్ల నివారించవచ్చని సూచించారు. కొసలు తుంచడం మూలంగా కాండం తొలుచుపురుగు ఆశించిన మేర సమస్యను నివారించవచ్చని, సాగులో ఎటువంటి సమస్యలు ఎదురైన పంట అధిక దిగుబడులకు అవలంభించవలసిన సలహాలు, సూచనలు వ్యవసాయాధికారుల ద్వారా అరుణకుమారి తెలిపారు. ఏఈఓ మీనాక్షి, రైతులు నారమని పార్వతమ్మ, జంగమ్మ, లక్ష్మి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

## ఈనెల 25న సేవాలాల్ జయంతి ఉత్సవాలు



ఆమనగల్లులో సమావేశమైన గిరిజన సంఘాల ప్రతినిధులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య ధైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఆమనగల్లు మండల కేంద్రంలో ఫిబ్రవరి 25న ఘనంగా నిర్వహించబోతున్నట్లు పలు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో వివిధ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. సంత్ సేవాలాల్ జయంతి రోజున భారీ ఉత్సవాల నిర్వహణ చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గిరిజనులను ఆహ్వానించి ర్యాలీతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. గిరిజనుల అభివృద్ధి, ఉనికి కోసం సంత్ సేవాలాల్ చేసిన సేవలు మరవలేమని పలువురులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానికంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో దశరథ్‌నాయక్, పత్యానాయక్, రవిందర్‌నాయక్, శంకర్‌నాయక్, సురేశ్‌నాయక్, శంకర్‌నాయక్, మల్లేశ్‌నాయక్, కృష్ణనాయక్, పాండు నాయక్, నరేశ్‌నాయక్, రాములు నాయక్, పురుషోత్తంనాయక్, భాస్కర్, రాజేశ్, కుమార్, సురేశ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహ రించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీటీడీ ఈఓగా ఎం. శిరీష, ఏటీడీఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయులుగా శివాని లు వ్యవహరించి స్వయం పాలనను పర్యవేక్షించారు. ఉదయమే అందమైన వస్త్రాలతో హాజరై చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవాలయ పాలకమండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కొడంగల్, ఫిబ్రవరి 7ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పాలమండలి (ట్రస్టుబోర్డ్ సభ్యుల) నియమాకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మధాయ శాఖ కమీషనర్ హైద్రాబాద్ వారి నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆలయ మేనేజర్ బాల్‌రాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. నోటీసు ఇచ్చిన 20 రోజుల్లోపు ఆసక్తి గల వారు ధరఖాస్తులను సహాయ కమీషనర్ దేవాదాయ ధర్మాధాయ శాఖ కార్యాలయం రంగారెడ్డి జిల్లా వారికి ధరఖాస్తులు పంపించాలని కోరారు.



సిపిఐ జెండాను ఎగురవేస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి

## కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి.**

**చేవెళ్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. మండలంలోని కందవాడ గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి కె.బల్వంత్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా సిపిఐ జెండాను ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చాక పేదరికం నిరుద్యోగం పెరిగిపోయిందని పేదలను దోచుకుని పెద్దలకు పెడుతూ దేశాన్ని అప్పుల ఉబిలో దించాడని రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని భవిష్యత్తులో మోడీకి తప్పకుండా ప్రజలు బుద్ధి చెబుతారని రాష్ట్రంలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కెసిఆర్ లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేశాడనన్నారు. గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా ఎలిషా, సహాయ కార్యదర్శిగా రాయిని యాదమ్మ, బీరప్ప, సత్తయ్య, బాలరాజు, సభ్యులుగా లతా, రాములమ్మ, యాదయ్య, రామచంద్రయ్య, వినోద్, గోపాల్, మల్లేష్, బుచ్చయ్య, భాగ్యమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి.మక్బుల్, సీనియర్ నాయకుడు షౌరీలు, మండల మహిళా సంఘం అధ్యక్షులు మంజుల, వెంకటమ్మ, లలిత, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాత రమాభాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయం

**ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్.**



మాత రమాభాయిఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పిస్తున్న నాయకులు

**చేవెళ్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మాత రమాభాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ కొనియాడారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన మాన రమాభాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పెద్ద పెద్ద చదువులు చదవడానికి ముఖ్య కారణం మాతా రమాభాయి అంబేద్కర్ అని అన్నారు. పేడ పిసికి పిడకలు కొట్టి తన భర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పంపించిందని కొనియాడారు. కటిక పేదరికం అనుభవిస్తూనే తన కడుపులో పిల్లల్ని పోగొట్టుకున్న తన జాతి బిడ్డల ప్రయోజనాల కోసం సర్వం త్యాగం చేసిందన్నారు. తన భర్త అంబేద్కర్ ఈ సమాజంలో ఉన్న అంటరానితనం కుల వివక్షత సమసమాజ నిర్మాణ పోరాటంలో ఏనాడు అడ్డు తగలకుండా తన భర్తకు ప్రోత్సహంగా ఉండి జాతి ప్రయోజనాల కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగధనరాలు మాత రమాబాయి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా కోశాధికారి వినోద్, ప్రవీణ్, గణేష్, నవాబ్, చేవెళ్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్, చేవెళ్ల మండల యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, షాబాద్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

**జిల్లేడు చౌదరిగూడ, ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త):** శ్రీ శ్రీశైలభ్రమరాంబికసమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం శివస్వాములు బుదవారం శ్రీశైల పుణ్యక్షేత్రానికి పాదయాత్రగ బయలు దేరారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరినట్లు గురుస్వామి కమ్మరి భూపాలచారి తెలిపారు. శివ మాలలు దరించిన స్వాములు దాదాపు 386మంది వచ్చినట్లు ఆయన తెలిపారు. శివసామస్మరణతో స్వాములను గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై శ్రీశైల పుణ్యక్షేత్రనికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కొండి యాదయ్య, రామకృష్ణ, అంజి, నర్సింహులు, హారీశ్, బుగ్గయ్య, శివ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను ప్రత్యేక అధికారి శీరిష బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల మౌళిక వసతుల కల్పన గురించి ప్రధానోపాధ్యాయుడు తులసికృష్ణ వివరించారు. విద్యార్థులకు కావాల్సిన ముత్రశాలలు, మరుగుదోడ్లు, వంటగది ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శేఖర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, అంగన్‌వాడి కార్యకర్త రాములమ్మ, నర్సమ్మ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇప్పించండి



భటీ విక్రమార్కకు వినతిపత్రం అందజేస్తున్న శేఖర్ గౌడ్

**ఆదిభట్ల ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కొమటి రెడ్డి వెంకటరెడి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌లను కలిసి వినతిపత్రాలను అందజేశారు. శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే టికెట్ ఆశించిన అనివారనయ కారణాలవల్ల తనకు టికెట్ రాలేదని ఇప్పుడు భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని ఇస్తే ఎంపిగా గెలిచి సోనియా గాంధీకి గిఫ్ట్‌గా ఇస్తానని భట్టీ విక్రమార్కకు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ..తను ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీకి వెన్నంటూ ఉంటూ కార్యకర్తలను నాయకులకు దిశా నిర్దేశం చేసుకుంటూ వస్తున్నానని తన సేవలను గుర్తించి పార్లమెంట్ సీట్ ఇవ్వాలని కోరారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎంపీపీ పద్మారెడ్డి

**మాడ్గుల, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని నల్లచేరువు గ్రామపంచాయితీలో మండల పరిషత్ నిధుల నుండి 2లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులకు మాడ్గుల ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ పనులను నాణ్యతగా చేప్పట్టాలని సూచించారు. ఎంపీడీఓ రాఘవులు, పంచాయితీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు జగన్‌మాదిగ, బోదాస్ వెంకటేశ్, కట్ట జంగయ్య, గొర్రె మైసయ్య, కట్ట అంజయ్య, ఎల్లయ్య, నరేందర్, అనిల్, శివ, మహేష్, శ్రీను, తదితరులు పాల్గోన్నారు.





నందిగామలోని కాలనీలను పరిశీలిస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ఈటగణేష్ తదితరులు

## అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

**స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో జెడ్పీవైస్ చైర్మన్**

**నందిగామ, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త :** గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలని ప్రతి ఊరు ప్రతిపల్లె ప్రతి తండా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఇందులో భాగంగానే పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జెడ్పీవైస్ చైర్మన్ ఈ గణేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్యకారాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఎంపిటిసిలు అధికారులతో కలిసి పరిసరాలను పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రగతిలో రాజపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి దేపల్లె కుమారస్వామి గౌడ్ ఎంపిడివో గ్రామపంచాయతీ ప్రత్యేకఅధికారి బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, గ్రామస్తులు పారిశుధ్యసిబ్బంది పాలొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రత్యేక అధికారి సుధారాణి**

**పూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్ననాడే ఆరోగ్యవంతులుగా ఉండే అవకాశం ఉందని మండల ప్రత్యేక అధికారిణి సుధారాణి అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మాశారద ఆసుపత్రి వికారాబాద్ అద్వర్యంలో బుధవారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి మాట్లాడుతూ పరిసరాల్లో ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఉంచుకోవాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతను పాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవితాలను గడుపుతారని వివరించారు, ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వినోద్, మాశారద ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

**పూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పూడూరు మండలం చెన్‌గోముల్ ఎస్ఐగా మధుసూదన్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ గిరి ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పెద్దేముల్ మండలానికి బదిలీపై వెళ్లారు. కరణ్‌కోట్‌లో పనిచేస్తున్న మధుసూదన్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల అందరి సహాకారంతో మండలంలో శాంతిబద్రతలను కాపాడుతానని వివరించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఎంపిపి కమ్లి మొత్యానాయక్**



పరిసరాల పరిశుభ్రతను పరిశీలిస్తున్న దృశ్యం

**కడ్తాల్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త :** మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనపైనే ఉందని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, ఎంపిపి కమ్లి మొత్యానాయక్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని స్థానిక వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిడిఓ రామకృష్ణ, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు చంద్రయ్య, శ్రీను, విలేజ్ సెక్రెటరీ రాఘవేందర్, నాయకులు వెంకటేష్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ లేకుండానే సదరం సర్టిఫికేట్స్



దివ్యాంగులను వివరాలు అడిగి తెలుసుకున్న వెంకటయ్య

**యాచారం ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలో గల కొత్తపల్లి, తక్కళ్ల పల్లి, మాల్ గ్రామాలలో ఉన్న మంచానికే పరిమితమైన దివ్యాంగులను విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్ల జంగయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ...కొత్తపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు రాణి, తక్కళ్ల పల్లి గ్రామానికి చెందిన పంతం వెంకటయ్య మాల్ గ్రామానికి చెందిన కొలన్ గంగమ్మ, దొంతరమోని క్రిష్ణ వీళ్లల్లో ముగ్గురు పూర్తిగా మంచానికే పరిమితం అవ్వగ, తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన పంతం వెంకటయ్యకు మాత్రం ఒక కాలు పూర్తిగా తొలగించారు. ఇతనికి డాక్టర్లు రిజెక్టు సర్టిఫికేట్ ఇచ్చారని మిగతా చాల మంది సందరం సర్టిఫికేట్ ఇచ్చారని మరికొంత మంది మీ సేవాకు వెళ్లితే స్లాట్ బుకింగ్ అయిపోయిని నిర్వహకులు తెలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి దివ్యాంగుల సంక్షేమ కోసం క్షేత్ర స్థాయి పర్యటనలు అధికారులు చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాని అన్నారు. పలు మార్లు డిఆర్‌డిఓకు సమస్యలు వివరించేందుకు అపాయింట్ కూడా ఇవ్వడం లేదని సమస్యలు పరిష్కరించని అధికారులు ఎందుకని వెంటనే బదిలి చేయాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించాలి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి సెక్రటరీ తిరుపతయ్య

**యాచారం ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** యాచారంలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఎంపిడివో విజయలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని యాచారం, చౌదర్‌పల్లి గ్రామాల్లో పారిశుధ్య, స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద జరుగుతున్న భూచదును పనులను ఎంపిడివో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....షెడ్యూల్ ప్రకారం గ్రామాలలోని రోడ్లను శుభ్రం చేసి గుంతలను లేకుండా చూసుకోవాలని పలు సూచనలు చేశారు.



గౌడవెల్లిలో గ్రామ ప్రత్యేక అధికారి శైలజకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## గౌడవెల్లి ప్రజలకు ప్రత్యాన్మాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త :** గౌడవెల్లి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గాను ప్రత్యాన్మాయ మార్గాన్ని ఏర్పాటు చేసిన అనంతరమే గ్రామంలోని రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి శైలజకు మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి, నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ మంలతడలంలోని గౌడవెల్లి గ్రామ రైల్వే స్టేషన్ పక్కన ఉన్న రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడానికి రెండు రోజుల క్రితం గేటును మూసి వేశారు. ఈ విషయమై ప్రత్యేక అధికారికి విన్నవిస్తూ గేటు మూసి వేయడంతో గౌడవెల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, గ్రామ సమీపంలో రైల్వే లైన్ వద్ద ఆగిపోయి ఉన్న ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును పూర్తి చేసే వరకు ఈ రైల్వే గేటును మూసివేయకుండా చూడాలని కోరారు. మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజు, భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**మండలానికి రూ 2.85 కోట్లు నిధులు : ఎంపీపీ**

**బంట్వారం, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ఎంపీపీ ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ న ా తనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ. 2.85 కోట్ల నిదులను సిసి రోడ్ల నిర్మాణం కొరకు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం గ్రామాల ం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. తాజాగా నియోజకవర్గానికి కోట్లాదినిధుల ం తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు దక్కిందన్నారు. అయితే బంట్వారం మండలానికి రూ 2.85 కోట్ల నిధుల ం మంజూరు చేయడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. గ్రామాల వారీగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం రూ. 2.85 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో బొపునారం రూ. 40 లక్షలు, రూ. 60 లక్షలు, బస్వాపూర్ రూ. 25 లక్షలు, రొంపల్లి రూ.30 లక్షలు, సల్బత్రాపూర్ రూ.20 లక్షలు, నాగ్వవరం రూ.5.00 లక్షలు, సుల్తా న్పూర్ రూ. 10 లక్షలు, మాల సోమవారం రూ. 25 లక్షలు, యాచారం రూ. 10 లక్షలు, తొర్మామిడి రూ.40 లక్షలు, మంగ్రాస్‌పల్లి రూ.10 లక్షలు, మద్వాపూర్ రూ.10 లక్షలు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీపీ చెప్పారు.

## బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలి



సీఐ రామకృష్ణకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి నాయకులు

**ధారూర్, పిబ్రవరి7 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి ధారూర్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడిక్డి బాల్క సుమన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు ముజఫర్ నాయకులు బాబాఖాన్ మాన్సింగ్ యూనుస్ యాదగిరి బలవంత్‌రెడ్డి అశోక్ షబ్బీర్ రాజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అమలుతీరును క్షేత్రస్థాయిలో పరిశీలన



అమలుతీరును పరిశీస్తున్న డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ సుధామధురి

**ధారూర్, పిబ్రవరి7 ప్రభాతవార్త :** గృహజ్యోతి పథకం అమలుతీరును క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎలా చేస్తున్నారని అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు తప్పనిసరగా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఫోన్ నెంబర్ వారికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫైనాన్స్ సుధామధురి ఎస్‌ఈ జయరాజు ఎస్ఏవో శ్రీనివాస్ నాయక్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి ఏడీఈసత్యనారాయణరెడ్డి ఏఈ వేణుగోపాల్ రెడ్డి, ఏఏవో లక్ష్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన పిల్లలు



కరాటేలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**ఆదిభట్ల ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన పిల్లలు మెడల్స్ సాధించారు. కర్ణాటకలోని చిత్రదుర్గా జిల్లాలో బ్రైట్ స్టార్ కరాటే, విక్టరీ షాట్ కాన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం సంబంధించిన పిల్లలు మెడల్స్ సాధించడం ఎంతో ఆనందకరమైన విషయం ఈ కరాటే పోటీల్లో బొంగులూరు నలంద స్కూల్‌కు చెందిన అక్షిత, జ్యోత్స్న, శ్రీనిత్ కుమార్ మెడల్స్ సాధించారు. వీరితో పాటు ఇబ్రహీంపట్నంకి చెందిన సాత్విక్ ప్రియాంక మెడల్స్ సాధించడం విశేషం, ఈ సందర్భంగా పిల్లల కరాటే కోచ్‌లైన వెంకటేష్, శ్రీనివాస్ ,స్కూల్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.



పులిమామిడిలో గ్రామ సభలో పాల్గొన్న అధికారులు గ్రామస్తులు

## ప్రత్యేక అధికారులకు సహకరించాలి

**నవాబుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో గ్రామపంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయా గ్రామాల్లో అధికారులు అదనపు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మాజీ పాలకవర్గాలకు ఆహ్వానం పలుకుతూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు ఉపసర్పంచులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు గ్రామాల



మూలమాడలో మాజీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

అభివృద్ధికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ప్రత్యేక అధికారులకు సహితం ప్రజలు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. కమ్మరిగూడ, పులుమామిడి మూలమాడ గ్రామ పంచాయతీ అదికారులుగా బాధ్యతలు స్వీరించిన విద్యాధికారి గోపాల్ వ్యవసాయాధికారి ప్రసన్న మాట్లాడుతూ ప్రజలు నిర్మొహమాటం లేకుండా సమస్యలు తెలపాలని చెప్పారు. సమిష్టిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సుభాన్‌రెడ్డి, విమల రంగారెడ్డి, ఉపసర్పంచులు సుధాకర్, వెంకటేష్, గోపాలకృష్ణ, కార్యదర్శులు మనోహర్, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకే ఇవ్వాలి

**-కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ నాయకుడు ముచ్చర్ల సంపత్**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సంపత్

**యాచారం ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముచ్చర్ల సంపత్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. బుధవారం సంపత్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంతో కాలంగా కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు తాను ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గెలుపు కోసం తాను అహర్నిశలు కృషి చేశానిన తెలిపారు.

## సరోజినిదేవి మహిళా పొదుపు సంఘం ఆరవ వార్షికోత్సవం



పొదుపు సంఘం వార్షికోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** సరోజినీ దేవా మహిళా పొదుపు సంఘం ఆరవ వార్షికోత్సవాని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు మొదిపెట్టి సునంద, ఆండాలమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మహిళలు పొదుపు సంఘాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళా సాధికారిత కోసం మహిళలు ఆర్థిక వ్యవహారాలను చక్కగా నిర్వహించగలరని నిరూపించడం కోసం వారి కాళ్లపై వాళ్లు నిలదొక్కుకునే విధంగా చేయడం కోసమే సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ మహిళా బ్యాంకు అధ్యక్షులు దీపా మల్లేష్, సహకార భారతీ ప్రాంత అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విట్టలయ్య గౌడ్, సహకార భారతి తెలంగాణ ప్రాంత మహిళా ప్రముఖ్ కాటమొని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మధురనగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



మధురనగర్ సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** మధురానగర్ కాలనీలో నిర్మిస్తున్న పలు సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి బుధవారం మధురానగర్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మధురానగర్ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్నామని ,వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నో ఎళ్ల తరబడి ఉన్న సమస్యలు ఇప్పుడుప్పుడే ఒక్కొకటి పరిష్కరించుకుంటున్నామని తెలిపారు. 23వ వార్డు మధురనగర్ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్రవంతి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట రాములు ముదిరాజ్, పార్టీ అధ్యక్షుడు గోటూరి పవన్ గౌడ్, మహిళా ప్రధాన కార్యదర్శి సౌమ్య, ఉపాధ్యక్షులు నామ ఇంద్రాణి, ఈదుల నర్సింహాగౌడ్, జైహింద్ రెడినడ, ప్రములు న్యాయవాది రఘువీర్ పండిట్, అశోక్ గౌడ్, గుంటీ రవి, లింబ్య నాయక్, సుభాష్ భాయ్, శ్రీశైలం, రామావతర్ శర్మ, విఠల్, బూడిది రమేష్, శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**షాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.... సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన ఈడిగి శ్రీను(30) సర్దార్‌నగర్ గ్రామంలో బజ్జీల బండి నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. బుధవారం సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులోని తుమ్మ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన శ్రీనును చూసి గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు..సుమన్ దిష్టిబొమ్మ దహనం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో బుధవారం మున్సిపల్ అధ్యక్షులు మామి ండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సుమన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేష్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, విబి.వెంకటనారాయణ, ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ అధ్యక్షులు చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, పి.శశిధరన్, మోత్కుపల్లి శ్రీనివాస్, ఫారూఖ్, వీరేందర్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, రాజు, సుధాకర్, సునీల్‌కుమార్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## 200 యూనిట్ల ఉచిత కరెంట్‌కు దరఖాస్తు చేసుకోండి

**మొయినాబాద్ మండలం విద్యుత్ అధికారి ఏఈ బానోతుహాము**

**మొయినాబాద్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి తెల్లరేషన్‌కార్డు ఉన్నటువంటి విద్యుత్ వినియోగదారులకు నిరుపేదలందరికీ ఎన్నికలో ఇచ్చినటువంటి హామీ నేరేర్చింది. ఇందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుంచి విద్యుత్ ఉన్నత అధికారులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నవియోగం కొరకు దరఖాస్తును ఆహ్వానించారు. మండల ప్రజలంతా ఉచిత విద్యుత్ కొరకు ప్రతి ఒక్కరూ వారి యొక్క తెల్లరేషన్ కార్డును మరియు ఆధార్‌కార్డును విద్యుత్ చార్జీల రశీసుదును జత చేసి ఆయా గ్రామాల వారిగా గ్రామపంచాయతీల కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి బాక్స్‌లో దరఖాస్తుదారులు వేయచ్చని లేదంటే మొయినాబాద్ మండలంలోని ఉన్నటువంటి సబ్‌స్టేషన్‌కి వచ్చి అక్కడ ఉన్నటువంటి దఖాస్తు స్వీకరణ బాక్స్‌లో వేయవచ్చని అన్నారు. ఈ పథకానికి గడువు తేదీ అంటూ లేదని నిరంతరం జరిగే ప్రక్రియని ఒకేసారి ఒకేరోజు ఇవ్వాలని లేదని ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీలో గాని లేదా విద్యుత్ ఆఫీసుకు వచ్చి వీలున్న వాళ్లు రావచ్చని ఆయన ఒక ప్రకటనలో విద్యుత్ అధికారి ఏఈ బానోతుహాము తెలిపారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి విజయం ఖాయం

**చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం**



మల్కాపూర్ గ్రామంలో గర్ చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి విజయం సాధించడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం చేశారు. బుదవారం గర్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మల్కాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ గ్రామాలల్లో బిజెపి బలంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బిజెపి ప్రభుత్వంను మూడవ సారి ఏర్పాటు చేస్తుందన్నారు. రామజన్మభూమితో పాటు దేశంను అభివృద్ధి పథంవైపు తీసుకువెల్తున్న మోడీనే మళ్లీ పిఎం కానున్నారన్నారు. ప్రతి ఒక్కరు బిజెపి ప్రభుత్వం రావాలని కోరుతున్నారన్నారు. గ్రామాలల్లోని జనం బిజెపి కావాలి బిజెపి కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంజనేయులుగౌడ్, శర్వలింగం, క్రిష్ణా గౌడ్, అద్యక్షుడు శ్రీనివాస్, ఇంద్రాసేనా రెడ్డి, గుండు రవీందర్, జైపాల్‌గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మల్కాపూర్ గ్రామనికి చేందిన సయ్యద్ ఉమర్ తండ్రి అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను బుదవారం పరమర్శించిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, బిజెపి నాయకులు అంజనేయులుగౌడ్, శర్వలింగం, క్రిష్ణా గౌడ్, అద్యక్షుడు శ్రీనివాస్, ఇంద్రాసేనా రెడ్డి, గుండు రవీందర్, జైపాల్‌గౌడ్, నరసింహ తదితరులు

(చేవెళ్ళ -(ప్రభాతవార్త)



పెండింగ్‌లోని స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని సాగర్‌రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఎబివిపి నాయకులు

## పెండింగ్‌లోని స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి

**- ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం**

**- సాగర్ రహదారిపై విద్యార్థులతో రాస్తారోకో**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రం ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫిజ్‌రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రూ.5300కోట్లను వెంటనే విడుదల చేయాలని ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇబ్రహీంపట్నంలోని కళాశాలల విద్యార్థులతో సాగర్ సహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం కవడంతో ఆందోళన కారులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మధ్యతరగతి విద్యార్థులు ఫీజ్‌రియంబర్స్‌మెంట్ అందక సతమతమవుతున్నారని, ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు గడుస్తున్న విద్యార్థులను పట్టించుకోడంలేదని విమర్శించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.3500ల స్కాలర్‌షిప్‌ను అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేసారు. పెండిగ్‌లో ఉన్న ఫిజ్‌రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని లేకుంటే రానున్నరోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రేటరి వంగా సంజీవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్, శివకృష్ణ, ఎస్ఎఫ్ఎస్ విభాగ్ కన్వినర్ సాయికిరణ్, సందీప్, మహేందర్, చరణ్, ఆదర్శ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్ 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి రామాలయం ఫీడర్ విద్యుత్ సరఫరాకు విద్యుత్ మరమ్మతు పనుల కారణంగ గురువారం అంతరాయం ఏర్పడుతుందని శామీర్‌పేట విద్యుత్ ఎఇ సురేందర్ పేర్కొన్నారు. శామీర్‌పేటమ మండలంలోని బొమ్మరాసిపేట్ రామాలయ ఫీడర్ 11కెవి, 33/11కెవి బొమ్మరాసిపేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు, చెట్ల నుంచి విద్యుత్ సరఫరాకు ఆటంకంగ ఉన్నకొమ్మల తొలగింపునకు కటింగ్ చేస్తున్నందున విద్యుత్ సరఫరాకు గురువారం ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఎఇ సురేందర్‌రెడ్డి కోరారు. బాబగూడ అగ్రకల్చర్‌కు, గోడౌన్స్‌కు సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పొన్నాల్ స్పెషల్ ఆఫీసర్‌కు గ్రామపంచాయతీలో సన్మానం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ నియమితులైనందున ఆ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయనను పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించి స్వాగతించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రమేశ్‌ను కలిసి సన్మానించి గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు బి.సత్యనారాయణగౌడ్, మాజీ వార్డు సభ్యులు కె.ప్రభాకర్, శివశంకర్ రాజు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలో వేడెక్కుతున్న రాజకీయం

**అవిశ్వాసం ముసుగులో కౌన్సిలర్లు..?**

**కౌన్సిలర్ల క్యాంపులు ఫలించేనా..?**

**చర్చనీయాంశంగా మారిన వైనం**

**ఈ నెల 22న అవిశ్వాసం కోసం మున్సిపాల్టీలో**

**కౌన్సిలర్ల సంతకాల పరిశీలన..కలెక్టర్ నుంచి సమాచారం**

**తూంకుంట మున్సిపాల్టీలో రసవత్తర రాజకీయం**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్, వైస్‌చైర్మన్ల అవిశ్వాస విషయం రాజకీయంగ వేడెక్కుతుంది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణీవీరారెడ్డిలపై అవిశ్వాసం పెట్టటానికి 11మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు వారిపై అవిశ్వాసం పెడుతున్నట్లు పత్రాలు అందజేయటంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ వారి సంతకాలపై విచారణ కోసం ఈ నెల 22న తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో 11మంది కౌన్సిలర్ల సంతకాలపై రికార్డు విచారణ జరపనున్నారు. అయితే ఈవిషయంపై తూంకుంట మున్సిపాల్టీలోని అందరు కౌన్సిలర్లకు ఈ నెల 22న తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 12.30గంటలకు ఉంటుందని సమాచారం కలెక్టర్‌ను అందినట్లు కౌన్సిలర్ల ద్వారా తెలిసింది. అయితే ఇదీ ఇలా ఉండగ 11మంది కౌన్సిలర్లలో ముగ్గురు ఆర్.పూజభరత్‌సింగ్, కె.సురేశ్, కె.ఉమఅంజనేయులు తాము అవిశ్వాసం కోసం సంతకాలు చేయలేదని, తాము అవిశ్వాసం కోరటం లేదని జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌లకు వివరణ పత్రాలు అందజేయటం జరిగింది. మరీ జిల్లా కలెక్టర్ మాత్రం 11మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోసం సంతకాలు చేసినందున వీటిని పరిగణలోకి తీసుకుని ఈ నెల 22వ తేదీన కౌన్సిలర్ల సంతకాలపై విచారణ చేసి అవిశ్వాసం కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. 11మంది కౌన్సిలర్లు ఉంటే అవిశ్వాసం నెగ్గే అవకాశం ఉంటుందని, అవిశ్వాసం కోసం సంతకాలు చేసి వెనక్కి తిరిగిన ముగ్గురు పాల్గొనకుంటే మాత్రం అవిశ్వాసంకు అనుకూలంగ 8మంది కౌన్సిలర్లు, మరో 8మంది కౌన్సిలర్లు వ్యతిరేకంగ ఉండే అవకాశం ఉందని చెప్పవచ్చు. అయితే 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్ అవిశ్వాసం కోసం సంతకం చేయకపోవటం, ఇటు అనుకూలంగ కాని అటు వ్యతిరేకంగ కాని ఉండకపోవటంతో డైలామాలో ఉన్నట్లు చివరికి కీలకం కావచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. ఇంతకీ అవిశ్వాసంకు వ్యతిరేకంగ ఉంటారా, లేక వ్యతిరేకంగ ఉంటారా అనేది సందిగ్దంగ మారింది. ఇప్పటికే కొందరు కౌన్సిలర్లు 8మంది వరకు క్యాంపునకు వెళ్లినట్లు తెలిసింది. సంతకాలు పెట్టిన వారిలో కూడ మరో ముగ్గురు కౌన్సిలర్లు మాత్రం అవిశ్వాసంకు వ్యతిరేకంగ ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్‌కు, కలెక్టర్‌కు రాతపూర్వకంగ పత్రాలు అందజేయటం జరిగిన సంగతి తెలిసిందే. తూంకుంటలో మున్సిపల్ రాజకీయం ఊపందు కుంటుందని చెప్పవచ్చు. చివరికి ఆ ముగ్గురు ఏమి చేస్తారో, మరొకరు క్యాంపులకు దూరంగ ఉంటూ ఏ నిర్ణయం తీసుకుంటారనేది కూడ చర్చనీయాంశంగ మారింది. అయితే కౌన్సిలర్ల అందరికి సంతకాలు విషయంపై పాల్గొటానికి కలెక్టర్ నుంచి సంతకాలు అందటంతో రాజకీయ వేడి ఆరంభమైందని చెప్పవచ్చు. ఫార్మెట్ ప్రకారం 11మంది సంతకాలు చేసినందున విచారణ తరువాత ఏది ఏమైనా అవిశ్వాసం కోసం మాత్రం తేదీ ఖరారు జరిగే అవకాశం ఉందని ఉంటుందని అధికారుల తీరును బట్టి తెలుస్తుంది. తూంకుంట మున్సిపాల్టీలో అవిశ్వాసం విషయం రసవత్తరంగ మారుతుంది.




తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం దృశ్యం



అప్పాయిపల్లిలో గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్

## గ్రామాభివద్ధికి అందరూ సహకరించాలి

**కొడంగల్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధికి అందరూ తోడ్పాటునందించాలని డిప్యూటీ తహశీల్దార్ సురేష్ అన్నారు. సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ ప్రత్యేకాధికారిగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రస్తుత నెలలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. గ్రామంలో మురుగుకాల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఎంపీటీసీ రామునాయక్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తెలంగాణా ఉద్యమకారుడు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, దత్తుసింగ్, బాల్‌రాజ్, వెంకటయ్య, పకీరప్ప, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని సంగాయపల్లి ప్రత్యేకాధికారిగా తహశీల్దార్ విజయ్‌కుమార్ బాధ్యలు చేపట్టి గ్రామంలో చేపట్టాల్సి అభివృద్ధి పనులపై గ్రామస్థులతో చర్చించారు.

## లూనాను ఢీకొట్టిన లారీ..వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 7 (ప్రభాత వార్త):** లూనాను లారీ ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొడంగల్ మండలంలోని ఖాజఅహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డమది చిన్న పకీరప్ప టీఎస్ 08 హెచ్‌బీ 0760 నెంబర్ గల లూనాపై పని నిమిత్తం బుధవారం కొడంగల్‌కు వచ్చాడు. తిరిగి సొంత గ్రామానికి వెళ్తుండగా కొడంగల్ పట్టణ శివారులోని సిద్దార్ధ స్కూల్ సమీపంలో సేడం వైపు వెళ్తున్న యంహెచ్ 12 టీవీ 3944 నెంబర్ గల లారీ వెనక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో పకీరప్ప రెండు కాళ్లపై నుంచి లారీ టైర్లు వెళ్లడంతో నుజ్జునుజ్జయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముడిమ్యాల-రావులపల్లి రోడ్డు మరమ్మత్తులు చేయాలి

**రోడ్డ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలి**

**ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి వినతి**



ముడిమ్యాల రోడ్డు మరమ్మత్తులకు నిదులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కోరుతున్న చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి పామెన భీంభరత్, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ముడిమ్యాల-రావులపల్లి రోడ్డు మరమ్మత్తుల పనులను చేయాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి కోరారు. బుధవారం సచివాలయంలో అర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి పామెన భీంభరత్‌తో కలిసి రోడ్డు మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి విన్నవించారు. ముడిమ్యాల స్టేజి నుండి ముడిమ్యాల గ్రామం నుండి రావులపల్లి మెడిపల్లి, హిమాయత్‌నగర్-తంగడ్‌పల్లి రోడ్డ వరకు పూర్తిగా గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుంతలు పడడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి కోరారు. ముడిమ్యాల-రావులపల్లి రోడ్డు మరమ్మత్తుల పనులను నిదులు మంజూరు చేస్తానని మంత్రి హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్ గా రాఘవేందర్



నియామక పత్రాన్ని అందుకుంటున్న తెలుగు రాఘవేందర్

**వికారాబాద్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:** తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా తెలుగు రాఘవేందర్ నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని ఫిషరీస్ సొసైటీ కార్యాలయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ రాఘవేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామన్న ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మహేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మన్నే వెంకటేష్ ముదిరాజ్, ఆర్సిపూర్ మండల అధ్యక్షులు బాలకృష్ణ ముదిరాజ్, తెల్లాపూర్ మున్సిపల్ ఇంచార్జ్ పట్నం లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్యం ముదిరాజ్, తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు కూల్చడం సరికాదు: ఎంపిపి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పేదలు ఇళ్ల నిర్మాణం చేసుకుంటే అధికారులు కూల్చివేయడం సరికాదని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో బుధవారం రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణం కూల్చివేయగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి చేరుకొని పరిశీలించారు. సర్వేనంబర్ 1107లో జిఓ 58, 59 కింద ఇళ్ల నిర్మించుకొని క్రమబద్దీకరణ చేసుకోగా ఇంటినంబర్, కరెంట్‌మీటర్లు ఇచ్చినా అదికారులు విచారణ జరుపకుండా కూల్చివేయడం సరికాదన్నారు. అధికారులు మహిళా కానిస్టేబుళ్లతో మహిళలను ఇంటి నుంచి బయటకు లాక్కొచ్చి కట్టడాన్ని కూల్చివేయడం సరికాదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు.



ఫకీర్‌టెక్యాలో ఇళ్లు కోల్పోయిన బాధితురాలితో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి